


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 19 జులై 2025 పేజీలు 05

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




2 లో

◈ ప్రతి పాఠశాలలలోమౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది ◈ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి ◈ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి ◈ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా

## సౌకర్యాలు కల్పించాలి



## అధికారులు

### మా సమస్యను పట్టించుకోండి !

- రోజులు గడుస్తున్న తీరని సమస్య
- ఎమ్మెల్యే , కలెక్టర్ స్పందించి, సమస్య పరిష్కరించాలి



2లో

### అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా

## అధికారులు ప్రోత్సహించాలి

- శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

2లో



### సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను

## పోర్టల్‌లో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని గ్రామపంచాయతీలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల పురోగతి విపరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి వాడ అధికారి లక్ష్మీనారాయణలతో కలిసి మిషన్ భగీరథ, వ్యవసాయ, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేసే అంశంపై అందించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా వాస్తవిక సమాచారాన్ని



నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ( మిగితా...2లో )

### సకల సదుపాయాలతో

## విద్యార్థులకు నాణ్యమైన విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల



పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతీ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, ( మిగితా..2లో )

### బాసర అమ్మవారిని దర్శించుకున్న

## మంత్రి శ్రీధర్ బాబు



2లో

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

- ప్రతి పాఠశాలలలోమౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది
- మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం,తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల,బాలుర జూనియర్ కళాశాల (ఇమీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, జాడి పోచయ్యలతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు,వంటశాల, భోజనశాల,వసతి గృహంలో వసతులు,పడకలు,మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని,ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.6,7 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు

## మా సమస్యను పట్టించుకోండి !

- రోజులు గడుస్తున్న తీరని సమస్య
- ఎమ్మెల్యే , కలెక్టర్ స్పందించి, సమస్య పరిష్కరించాలి

ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూర్ మండలంలోని బీర్సంది గ్రామంలో రోడ్డుపై వ్యర్థపు నీరు నిలిచి చాలా ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఆ ప్రదేశంలో మురుగు నీరు ప్రవహించే కాలువ లేక పోవడంతో ఇళ్ల ఇంకుడు గుంతల వ్యర్థపు నీరు, కొళాయిల నుంచి వృథా అయ్యే నీరు, వర్షపు నీరు రోడ్డుపైనే ఉంటుంది . వ్యర్థపు నీరు ఉండటంతో రోడ్డు అధ్వానంగా తయారవుతోంది. రోడ్డుపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటుగా నిత్యం ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు సైతం చాలా ఇబ్బంది కారంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఈ సమస్యపై అటు మండల ప్రజా పరిషత్ అధికారులు, పి.ఆర్ డిపార్ట్మెంట్ అధికారులు సమస్య గురించి పట్టించుకోవడం మాని,తల ఒక కారణం చెపుతూ కాలయాపన చేస్తున్నారు కానీ, సమస్యకు పరిష్కారం మాత్రం పట్టించుకోవడం లేదు గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేసారు.రోడ్డుపై నిలుస్తున్న నీరు రోడ్డుకు అటు వైపు వున్న మురుగు కాలువలో కలిసేలా రోడ్డు సంబంధిత అధికారులు, పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు స్పందించి 3 రోజుల్లో ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి సిద్ధమని తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

### అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా

# అధికారులు ప్రోత్సహించాలి

- శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ప్రతినిధి,జులై 18, సూర్య మేజర్ న్యూస్. జిల్లాలో మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అతిథులను మహిళా సంఘాల సభ్యులు పూల మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 12,043 మహిళా సంఘాలు పనిచేస్తున్నాయని, వీటిలో 1,39,361 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నిర్మల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 4,986 మహిళా సంఘాల ద్వారా 57,908 మంది సభ్యులు ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నారని వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 816 సంఘాలకు రూ.74.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని 282 సంఘాలకు రూ.27.86 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అంతేగాక, గత సంవత్సరానికి సంబంధించి 29,676 మహిళా సంఘాలకు రూ.34.28 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, కుట్టు మిషన్ల ద్వారా యూనిఫామ్ తయారీ వంటి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం రెండు సోలార్ ప్లాంట్లకు మంజూరైన రూ.3 కోట్ల నిధుల వివరాలు వెల్లడించారు.అనంతరం 24 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల విలువైన ప్రమాద బీమా చెక్కులను, మరో 10 లక్షల విలువైన చెక్కును శాసనసభ్యులు, అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ప్రగతిని సాధించిన మహిళా సంఘాల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. మహిళా సభ్యులు తమ అభివృద్ధి పయనాన్ని పంచుకున్నారు.కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు మహిళా సాధికారతపై ప్రదర్శనలు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఇన్చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, అధికారులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల

## వివరాలను పోర్టల్ లో

### నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

గ్రామపంచాయతీలో మొత్తం సాగు విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల రకాలు, పశువులకు అందుబాటులో ఉన్న పశుగ్రాసం వివరాలు, గ్రామపంచాయతీలో బ్యాంకు సేవలు, బ్యాంకు మిత్ర, నగదు డిపాజిట్లు - ఉపసంహరణ సేవలు గ్రామపంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న వివరాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న అర్హుల కుటుంబాల సంఖ్య, గ్రామ పంచాయితీల పరిధిలో కబ్జా నివాస గృహాల వివరాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల ప్రజలపై జరిగిన ఘటనల వివరాలు, ఏమైనా జరిగి ఉంటే వాటి ప్రస్తుత స్థితిగతులు, గ్రామపంచాయతీలలో ఆరోగ్య భీమా కలిగిన కుటుంబాల సంఖ్య, అందుబాటులో ఉన్న నర్సరీలు, సామాజిక పింఛన్లు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగ పింఛనుల సంఖ్య, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్న కుటుంబాల వివరాలు, విద్యుత్ సౌకర్యం కలిగిన ఇండ్ల సంఖ్య ఇతర పూర్తి వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సమాచారాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, పూర్తి వాస్తవిక సమాచారాన్ని సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని



తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు.

నిర్మల్(బాసర),సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



అలాగే మహంకాళి,దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహూకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సహాయ లేబర్ అధికారి కార్యాలయంపై ఏసీబీ రైడ్స్

**- రూ.,30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఏఎల్వో పాక సుకన్య.**



**బెల్లంపల్లి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం పై శుక్రవారం రోజున ఏసీబీ వరంగల్ డీ ఎస్పీ పి. సాంబయ్య ఆద్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి కి చెందిన నరాల శంకర్ అనే లేబర్ కార్మికుడు చనిపోతే అతనికి రావలసిన ప్రభుత్వ సహాయం రూ.,1.30 లక్షల కోసం రూ,40 వేలు లంచంగా ఇవ్వాలని శంకర్ భార్య ను సుకన్య డిమాండ్ చేసిందన్నారు. శుక్రవారం బెల్లంపల్లి సింగరేణి నెంబర్ 2 క్రీడా మైదానం వద్దకు ఏ ఎల్ వో కార్యాలయంలో పని చేస్తున్న అటెండర్ రాజేశ్వరిని డబ్బుల కోసం పంపించిందన్నారు. శంకర్ భార్య రూ.,30 వేలు అటెండర్ కు ఇవ్వగా అటెండర్ ఆ డబ్బులను ఏ ఎల్ వో సుకన్య తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు డిఎస్పి వెల్లడించారు. వీరిద్దరిని శనివారం కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు డిఎస్పి వివరించారు. ఆయన వెంట ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎన్. కిరణ్ రెడ్డి, ఎస్. రాజు, ఏ. తిరుపతి ఏసీబీ సిబ్బంది ఉన్నారు.

**అంకిత భావంతో పనిచేసినప్పుడే**

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకోగలం

**- ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు**

**మందమర్రి, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**



ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్తో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు కేకే ఓసిపిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. అదేవిధంగా వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. తదనంతరం కేకే ఓసీ క్వారీలో పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. అదేవిధంగా కేకే ఓసీలో నిర్మిస్తున్న పిఓబి ప్లాంటును సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేకే-01 రైల్వే సైడింగ్, కేకే ఓసి ఆ&ఆర్ ప్రాజెక్టును సందర్శించారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఆ తర్వాత మందమర్రి ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లతో, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ,సివిల్ ఎస్ఈ రాము, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి

**కాగజ్నగర్ టైన్,జులై 18 సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన విద్యార్థి నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన నిరుద్యోగ ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి స్థానిక యువత, నిరుద్యోగులు, ప్రజలు భారీ సంఖ్య లో తరలిరావాలని విద్యార్థి నిరుద్యోగ జెఏసి జిల్లా కన్వీనర్ పొన్న రమేష్ కోరారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద నిరుద్యోగ ర్యాలీ పోస్టర్లను విద్యార్థి నిరుద్యోగ జెఏసి పదాధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి పేపర్ మిల్లు స్టాఫ్ గేట్ వరకు ఈ నిరుద్యోగ ర్యాలీ కొనసాగుతోందని తెలిపారు. సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం స్థానిక నిరుద్యోగ యువతకు మిల్లులో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారిగా పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.



## నిధుల దుర్వినియోగంపై విచారణ జరపండి

**బెల్లంపల్లి, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు దుర్వినియోగం చేశారని, వేసవి శిబిరం కోసం వచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేశారని



మంచిర్యాల పోలీస్ డిప్యూటీ కమిషనర్ కు మంచిర్యాల జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కానీ,వారికి శిక్షణ కార్యక్రమాలు కానీ జరపడం లేదని నిధులను వారి స్వలాభం కోసం వాడుకుంటున్నారని అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్లు జాడి శేఖర్,అల్లం గౌతం,సభ్యులు మడే రాజేష్,హరీష్ తదితరులు ఉన్నారు.

## మైసమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ భాస్కర్

**రామకృష్ణాపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల ఇరవై తేదీన జరిగే గాంధారి మైసమ్మ జాతరకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కోరిన కోరికలు తీర్చే మహిమ గల తల్లి మైసమ్మ తల్లి. ఆషాఢా మాసం చివరి ఆదివారం



రోజున నిర్వహించే బోనాల జాతరకు మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట జాతీయ రహదారి ప్రక్కన కొలువు దీరిన గాంధారి మైసమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా సింగారించారు ఆలయ కమిటీ సభ్యులు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. కోళ్ళు మేకలు బలి ఇచ్చి మొక్కలు చెల్లించుకునేవారు అటవి శాఖ అధ్వర్యంలో నిర్మించిన పార్క్ లో వన భోజనాలకు నీటి వసతితో ఇతర సదుపాయాలను కల్పించారు. బొక్కలగుట్ట వాగు ఒడ్డు నుండి 250 బోనాలను మహిళ భక్తులు నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీసులు బారి బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఆలయానికి ప్రక్కనే జాతీయ రహదారి ఉన్నందున ట్రాఫిక్ పై ఆంక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులు సహకరించాలని కోరారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తో పాటు ఇద్దరు ఎసిపి, ఏడుగురు సీఐ, 20 మంది ఎస్సై లు, సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## బోనమెత్తిన చిన్నారులు

**ఖానాపూర్ జూలై 18 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించినారు. సంప్రదాయ



వేషధారణలో విద్యార్థినిలు బోనాలను సమర్పించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాని ఫిర్యాదు పై విచారణ

**భీమిని,జూలై18, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా కలెక్టర్ ఆ దేశాల తో ప్రజావాణిలో ఇచ్చిన ధాగం శంకర్ ఫిర్యాదు పై బిట్టూరుపల్లి గ్రామపంచాయతీ నందు విచారణ చేపట్టడం జరిగిందని ఎంపీ డి ఓ శుక్రవారం ప్రకటనలో తెలిపారు, సదరు సంఘటన స్థలంను, స్థల రికార్డులను పరిశీలించి కొలతలు తీసుకోవడం జరిగింది. ఇట్టి విచారణ నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి జిల్లా కలెక్టర్కి పంపడం జరుగుతుందని వెళ్ళడించారు,ఈ విచారణ కార్యక్రమంలో విచారణ అధికారిగా బి గంగామోహన్ ఎంపీడీవోతో పాటువి శ్రీనివాస్ ఎంపీఓ,శ్రీనివాస్ సర్వేయర్, ఎండి జాహెద్ పంచాయతీ కార్యదర్శి, ఫిర్యాదుదారు దాగం శంకర్ పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి ముప్పు

**- అంగన్వాడీలో నాసిరకం గుడ్లు**

**వాంకిడి జూలై 17,సూర్య మేజర్ న్యూస్**


కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి అంగన్వాడి



కేంద్రాల్లో సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది కానీ జిల్లాలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన నాసిరికమైన కోడిగుడ్లను సరఫరా చేస్తూ చిన్న పిల్లలను అనారోగ్య పాలు చేస్తున్నారు రెండు రోజుల క్రితం వాంకిడి మండలంలోని జైత్పూర్ అంగన్వాడి కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్లను అందిస్తున్న క్రమంలో ఆ చిన్నారి తండ్రి గ్రుడ్లను పరిశీలించగా గుడ్లు చెడిపోయి గ్రుడ్ల నుండి పిల్లల సైతం అవుపించాయని తేలింది అంతేకాకుండా నాసిరికమైన పుచ్చిపోయిన పప్పులు సరఫరా చేస్తూనట్లు బయటపడింది ఆయా మండలాల్లో పనిచేస్తున్న సిడిపిఓ మరియు సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడం వలన సదరు కాంట్రాక్టులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు ఆరోగ్యవంతులుగా పౌష్టికాహార లోపం లేకుండా ఉండాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్న క్రమంలో అధికారుల పర్యవేక్షణ కొరవడి పౌష్టికాహారం కాస్త విషహారంగా మారుతుంది కావున ఈ అంశాలపై దృష్టి సారించి సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అదేవిధంగా పర్యవేక్షణ చేయని ఐసిడిఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మరియు గేడం టికానంద్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు.లు పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీకరణ

**కాసిపేట, జులై 18, సూర్య మేజర్ న్యూస్**




కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్లకు బదిలీపై వచ్చిన ఎస్ఐ భాధ్యతలు స్వీకరించారు. కాసిపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆంజనేయులు, దేవాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గంగారం లు బాధ్యతలు స్వీకరంచారు.

# సోమవారం ఉమ్మడి జిల్లా బందు పిలుపు జీవో నంబర్ 49 వెంటనే రద్దు చేయాలి

**నేరడిగొండ జులై 18 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల హక్కులను జీవోలను ఉల్లంఘిస్తూ అక్రమంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 49 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ కు సహకరించాలని ఆదివాసుల హక్కుల పోరాట సమితి ఆదివాసి సంఘాల పిలుపు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ యొక్క బంద్ కు జిల్లా కలెక్టర్ రాజర్ష షా కు మెమోరాండం ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. అలాగే జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ కు, అదిలాబాద్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ కు డిఇఓ శ్రీనివాస్ రెడ్డికి, డి ఐ ఓ గణేష్ రాథోడ్ కు ఆదివాసి సంఘ నాయకులు కలిసి



మెమోరాడం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బందుకు అందరూ సహాయకార సహకారాలు అందించాలని జిల్లా నాయకులు కోరారు. జిల్లా అధికారులకు వినతి పత్రం అందించిన వారిలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త పూర్వక బాపూరావు, అదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు పంద్రం జయవంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, మీ ఇష్టం కేశవ్ సిడం సోనే రావ్, పెందుర్తి త్రిమూర్తి ఉగాది రావు, పుస్నక నాగారావు, మడవి రాము, ఆదివాసి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**రెబ్బెన, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వ్యసన నివారణపై అవగాహన



కల్పించేందుకు రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామ సింగరేణి పాఠశాల మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లా ఏ.ఎస్.పి చిత్తరంజన్ ఐపీఎస్ ప్రారంభించారు. ఆయన రెబ్బెన మండల యువత మరియు క్రీడాకారులకు గంజాయి, డ్రగ్స్ వాడక దుష్ప్రభావాలు, న్యాయపరమైన ఫలితాలు (ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్లు) గురించి స్పష్టంగా వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి ఉంటుందని సూచించారు. క్రీడల వల్ల ఏకత్వం, క్రీడా స్ఫూర్తి, సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు.ఇట్టి టోర్నమెంట్ నందు మొత్తం 16 టీమ్స్ పాల్గొనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెబ్బెన సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**మందమర్రి, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మన పరిసరాలను పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని మందమర్రి పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ గ్రామంలో కమిషనర్ డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగింపు, కాలువల్లో పేరుకుపోయిన చెత్త శుభ్రం చేయడం వంటి పారిశ్యుద్ధ పనులను దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో పాత ఇనుప సామాగ్రి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా విష జ్వరాలు సంభవిస్తాయని అన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రజల భాగస్వామ్యం ఉండే వినూత్న శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికుని ఇంట్లో దొంగతనం

## - 6 తులాల బంగారం, 10 తులాల వెండి అభరణాలు చోరీ


**మందమర్రి, జులై 18, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ పరిధిలోని బురదగూడెం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు దుర్గం పోశం ఇంట్లో దొంగతనం జరిగినట్లు సీఐ శశిధర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దొంగతనంకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. పోశం అతని భార్య లక్ష్మి, కొడుకు రాజ్ కుమార్, కోడలు సుమతో కలిసి బురదగూడెం లోని సొంత ఇంటిలో నివసిస్తున్నారు. ఇటీవల కోడలు సుమకు ప్రసవం కావడంతో ఆమె తల్లిగారి మంథని మండలం దుబ్బపెల్లికి కుటుంబ సమేతంగా వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చిన బాధితులకు తాళం పగల గొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువ తెరిచి అందులోని సుమారు 6 తులాల బంగారం, 10 తులాల వెండి అభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ విషయాన్ని బాధితులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలాన్ని సీఐ శశిధర్ రెడ్డి, అదనపు ఎస్సై శ్రీనివాస్ పరిశీలించారు. దొంగల ఆచూకీ కనుగొనేందుకు వేలి ముద్ర సేకరణ నిపుణులు, డాగ్ స్క్వాడ్ బృందాలను పిలిపించామని తెలిపారు. రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై శిక్షణా కార్యక్రమం

**కాసిపేట, జులై 18,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ యొక్క డాటా సేకరించడం కొరకు, దానిని ఆన్లైన్ చేయుట కొరకు గ్రామ పంచాయతీ స్థాయి, మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో మండల హెల్త్ సెంటర్ డాక్టర్ శ్రీదివ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ చల్ల ప్రభాకర్ ,ఐసిడిఎస్ సూపెర్వైసర్ రాధిక, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం**

**నస్పూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ రిక్రూట్ మెంట్ ఫౌండేషన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, బి.సి స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి. ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ ధృవపత్రాలు కలిగి ఉండాలని, కుల, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు (01-01-2025 తరువాత జారీ అయి ఉండాలి) ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ప్రతి అభ్యర్థికి నెలకు స్టైఫండ్ క్రింద 1 వెయ్యి రూపాయలు చెల్లించబడుతుందని, ప్రతినెల 75 శాతం హాజరు ఉండి గరిష్టంగా ఐదు నెలలు ఉండాలని తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన శాతం, రిజర్వేషన్, సదరు స్టడీ సర్కిల్ లో ఖాళీ ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్ లో విద్య ఉన్నవారు, ఇప్పటివరకు టి,జి బి ,సి స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొందిన వారు ఏదైనా ఉద్యోగంలో పనిచేస్తున్న వారు అర్హులు కాదని తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 11వ తేదీ లోగా ఆన్ లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. మహిళలకు 33,1/3 శాతం దివ్యాంగులకు బి.సి వర్గాలకు కేటాయింపు ఉంటుందని ఎస్. సి,15 శాతం, ఎస్. టి 5 శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 25వ తేదీ నుండి 150 రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్ సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని నియమించండి

**-హెచ్ఎంఎస్**

**శ్రీరాంపూర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని వెంటనే నియమించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తు గతంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిగా పనిచేసిన డీజీఎం ఐ ఈ డి చిరంజీవులు మరణించడం, మరో డీజీఎం పర్సనల్ అధికారి అయిన అరవింద్ రావు బదిలీపై వెళ్లడం జరిగింది. అప్పటినుండి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని నియమించకపోవడం వల్ల సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోలేక పోతున్నారు. వెంటనే శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం నందు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులను నియమించాలని యాజమాన్యానికి హెచ్ ఎం ఎస్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు తిప్పారపు సారయ్య, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, ఎస్ టి పి పి నాయకులు సాయి కృష్ణారెడ్డి, సంపత్ పాల్గొన్నారు.



# బోనమెత్తిన చిన్నారులు

**ఖానాపూర్ జులై 18 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించినారు. సంప్రదాయ వేషధారణలో విద్యార్థినిలు బోనాలను సమర్పించినారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాలు ఇచ్చే గదిని ఏర్పాటు చేయాలి

**ఖానాపూర్ జూలై 18 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ బస్టాండ్ లో చిన్నపిల్లలకు పాలు ఇచ్చే గదిని ఏర్పాటు చేయాలని ఎన్.హెచ్.ఆర్.సి ఖానాపూర్ కమిటీ చైర్మన్



షకీల్ ఆర్టీసీ ఎండి సజ్జనర్ కు వినతిపత్రం పంపినారు. ఖానాపూర్ బస్టాండ్ కు రోజు వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తారని, వారి మధ్య బహిరంగంగా పిల్లలకు పాలు ఇవ్వడానికి పిల్లల తల్లులు ఇబ్బంది పడుతున్నారని అందులో పేర్కొన్నారు. పిల్ల తల్లుల సౌకర్యార్థం తక్షణమే బస్టాండ్ ప్రాంగణంలో ఫీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి

# పి ఆర్ టి యు టి ఎస్ దే ప్రధాన భూమిక: రతన్

**కాగజ్నగర్, జులై 18, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నజ్రుల్‌నగర్ నం.5లో శుక్రవారం జరిగిన పి ఆర్ టి యు టి ఎస్. ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ ప్రచారంలో యూనియన్ అర్బన్ శాఖ అధ్యక్షుడు రతన్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, మా యూనియన్ తెలంగాణలో అతిపెద్ద యూనియన్ అని, మా యూనిట్ కృషి కారణంగా ఇటీవలి రోజుల్లో పదోన్నతులు, బదిలీలు సాధ్యమయ్యాయని కొన్ని రోజుల్లో జిపిఎఫ్, వైద్య బిల్లులు కూడా చెల్లించబడతాయని అన్నారు. ఆ తర్వాత, పాఠశాల ప్రిన్సిపాల్ తపన్ రాయ్ కూడా మా యూనియన్ యొక్క లక్షణాలను ప్రశంసించారు. కార్యదర్శి ఐ.వికాష్ కూడా ప్రసంగించారు. దీనితో అందరూ ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకున్నారు. మా ఆదర్శ పి ఆర్ టి యు టి ఎస్. నుండి ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏదైనా ఉపాధ్యాయుడు లేదా విద్యార్థి యొక్క ఏదైనా సమస్యను పరిష్కరించడంలో సహాయం చేయడానికి ముందుగా ముందుకు వచ్చే ఏకైక యూనియన్ మా యూనియన్ అని నాయకులు అన్నారు.



# ముగిసిన రెండో విడత కౌన్సెలింగ్

**ముధోల్ జులై 18, సూర్య మేజర్ న్యూస్.**
ఆర్జీయూకేటీ బాసర, మహబూబ్నగర్ కేంద్రాలలో రెండో విడత కౌన్సెలింగ్ ముగిసింది. మొదటి విడతలో 218 సీట్ల గాను 178 మంది హాజరయ్యారు. పీహెచ్సీ, క్యాప్ కోటా విద్యార్థుల కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రేపు గ్లోబల్ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలింగ్



ప్రక్రియను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓ ఎస్ డి ప్రొఫెసర్ మురళీధర్షన్ పర్యవేక్షించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో కన్వీనర్, కో కన్వీనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాడ్మింటన్ పోటీలను ప్రారంబించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడం నగేష్

**నిర్మల్ జులై 18, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలో యోనెక్స్ సన్ రైస్ 11వ తెలంగాణ స్టేట్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం




నగేష్ లు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జులై 18, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్ గ్రామం నుండి గంగాపూర్ తండా వరకు రూ 2.40 (రెండు కోట్ల నలభై లక్షలు) తో ఆర్ అండ్ బి



బిటి రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్నాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు అనిల్, నరేందర్, వెంకట్ రావు, సుభాష్, మోహన్, లాలు రామ్, నెహ్రూ, అంబాజీ, శ్రావణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సందల్ వేడుకల్లో పాల్గొన్న డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కాగజ్నగర్ టౌన్ జులై 18 సూర్యా మేజర్ న్యూస్**
కాగజ్నగర్ పట్టణంలోని సర్సిల్క్ కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన సంప్రదాయ సందల్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేయడంతో పాటు, శాంతి, ఐక్యత, మతసామరస్యం ప్రాధాన్యతపై మాట్లాడారు. “మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండడం ఎంతో అవసరం” అని వ్యాఖ్యానించారు.డాక్టర్ ప్రవీణ్ కుమార్ కాలనీ ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు.



# నాటు.. యమ రేటు !

## -ఆషాఢమాసం బోనాల వేళ.. నాటు కోళ్లకు భలే గిరాకీ
## -అమ్మవార్ల మొక్కులకు, వన భోజనాల్లో ప్రత్యేకం
## -కిలోరూ500, కోడికి రూ.700

**లక్షెట్టిపేట, జూలై 18, సూర్య మేజర్ న్యూస్:**
వారం అంతా కూరగాయల భోజనం తిన్నా... ఆదివారం లేదా ఇంటికి బంధువులు వచ్చినా, ఏ చిన్న ఫంక్షన్ అయినా చికెన్



తప్పనిసరి, అయితే బాయిలర్ కోడి ఎంత తిన్నా.. నాటు కోడికి ఉండే రుచే వేరు. ఇక ఆషాడ మాసంలో బోనాల వేళ నాటు కోడికి ఉండే డిమాండ్ వేరు. అందుకే రేటు కూడా అదే రేంజ్లో ఉంటుంది. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకోవడం, వన భోజనాల సీజన్తో గ్రామీణ ప్రాంతాల్లో నాటుకోడి కిలో రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు. కోడిని బట్టి ఒక్కోదానికి సుమారు రూ.700 నుంచి రూ.800 వరకు అమ్ముతున్నారు. మాంసం దుకాణాల్లో అయితే



మేక మాంసం తీసుకునే వారికి కిలో రూ.600 నుంచి రూ.650 చొప్పున విక్రయిస్తున్నారు. మటన్ కంటే కోడి మాంసం కాస్త తక్కువే కావడంతో దిగువ, మధ్యతరగతి కోడికే మొగ్గు చూపుతారు. నాటు కోడిని కొనలేని పేదవారు పౌల్ట్రీ కోడి కిలో రూ.180 నుంచి రూ.210 వరకు పలుకుతుండడంతో బాయిలర్ కోళ్లనే మొక్కులు తీర్చుకునేందుకు వినియోగిస్తున్నారు. మార్కెట్లో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండడం, అందుకు అనుగుణంగా కోళ్ల అందుబాటులో లేకపోవడం కూడా ధరలు పెరగడానికి ఓ కారణం. అయితే స్వయం ఉపాధి కింద ఐకేపీ ద్వారా మహిళలను నాటు కోళ్ల పెంపకం వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు కూడా కృషి చేస్తున్నాయి.

## నాటు కోళ్లనే అడుగుతున్నారు

ఈ సీజన్లో చాలా మంది కస్టమర్లు పౌల్ట్రీ కోడి మాంసం కంటే ఎక్కువగా నాటు కోడి మాంసంమే కావాలని అడుగుతున్నారు. మార్కెట్లో నాటు కోడికి మంచి డిమాండ్ ఉంది. ధర ఎక్కువ అయిన సరే నాటు కోళ్లు కావాలని అడుగుతున్నారు. కానీ నాటు కోళ్ల పెంపకం తగ్గిపోయే సరికి కస్టమర్లకు అనుకున్న సమయానికి కోళ్లు అందించలేకపోతున్నాం.

# రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను సన్మానించి -టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్

**నేరడిగొండ జులై 18 సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ఆత్రం సుగుణక్కను ప్రదేశ్ కమిటీ ఉపాధ్యక్షురాలుగా నియమించిన సందర్భంగా గురువారం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బ త్తుల శాలువాతో సత్కరించి అక్కకు



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ బత్తుల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఉన్నత పదవులు ఇస్తుందని అన్నారు అందుకు సుగుణక్క ఉదాహరణ తీసుకోవచ్చని, అలాగే రానున్న రోజుల్లో సుగుణక్క ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొడ్డు నవీన్, భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్ఐ సాయి ని సన్మానించిన నాయకపోడు సంఘ నాయకులు

**నేరడిగొండ జూలై 18 సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ సాయి శుక్రవారం తుడు




దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు రామేల భోజన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బోథ్ డివిజన్ ఉపాధ్యక్షులు కురుమ రాజన్న, జన్ను మాజీ సర్పంచ్ సంగేపు శంకర్, పడిగెల లచ్చన్న, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఆచార్య పాఠశాలలో ఘనంగా బోనాల పండగ

**భైంసా రూరల్,జూలై 18,సూర్య మేజర్ న్యూస్:** భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో బోనాల పండగ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ధరించిన పోతరాజు వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ఆటపాటలతో,నృత్యాలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రాంతానికి ప్రతిక అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.



# సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాటే 56వ వర్ధంతి

**భైంసా టౌన్,జూలై 18,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణ కేంద్రంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాటే విగ్రహం వద్ద మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న,మాజీ జడ్పీటీసీ, క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం



భలేరావు,తానూర్ భీమ్ పవార్ ఆధ్వర్యంలో అన్న బాబు సాటి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాబోయే ఆగస్టు ఒకటో తేదీన అన్న బాహు సాటే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.బడుగు,బలహీన వర్గాల జాతి కోసం పోరాడిన వ్యక్తి అన్న భావు సాటే అని కొనియాడారు.వారితోపాటు గోడాపూర్ చంద్రభాన్,గణపతి,పూజారి లక్ష్మణ్,మొగలి దత్తు,దుర్పత్ బాయి,గాడేకర్ రాజు,వాగ్మరే బాలాజీ,మౌల, గైక్వాడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జి ఎన్ ఆర్ కాలనీలో పర్యటించిన -ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జులై 18, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు వరద ముంపుతో భయాందోళనకు గురవుతుండటంతో,



ముందస్తుగానే ముంపు ప్రభావిత ప్రాంతమైన కాలనీలో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం అధికారులను ఆదేశించి ముంపునకు కారణమైన కాలువ పునరుద్దన పనులు వేగవంతం చేసి వరద సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అధికారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.